మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 28-11-2025 | సంపుటి : 14 | సంచిక :172 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Friday | 28-11-2025 | Volume :14 | Issue:172 | Pages:8 | Cost : 3 |

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

### టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్‌లతో

## ప్రధాని భేటీ..



నేపాల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి, ప్రారంభ అంధుల టీ20 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న భారత జట్టును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఢిల్లీలో గురువారం ఈ విజేత జట్టుతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమయ్యారు.వరల్డ్ కప్ గెలిచిన జట్టు సభ్యులను మోదీ ఆప్యాయంగా పలకరించారు. క్రీడాకారిణులకు స్వీట్లు పంచిపెట్టి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులు తాము సంతకం చేసిన బ్యాట్‌ను ప్రధానికి బహుమతిగా అందించగా, మోదీ

2 లో

## సీఎం కీలక సమీక్ష



**హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా

2 లో




# నామినేషన్ల పర్వం షురూ

**తొలిరోజు సర్పంచు పదవులకు 92 నామినేషన్లు**
**వార్డు సభ్యులకు 86 దాఖలు**
**డిసెంబరు 11న మొదటి విడత ఎన్నికలు**

**హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :**ఒక వైపు బీసీలకు రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందంటూ ఆయా వర్గాలకు చెందినవారు హైకోర్టు మెట్లు ఎక్కగా మరోవైపు పంచాయతీ ఎన్నికల పర్వంలో గురువారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు గ్రామపంచాయతీల్లో ఎన్నికల నోటీసులు, ఓటరు లిస్టులను ప్రదర్శించారు. మొదటి విడత నామినేషన్లు వేసేందుకు ఈ నెల 29వరకు గడువు ఉండగా తొలిరోజు గురువారం సందడిగా నామినేషన్ల స్వీకరణ సాగింది. గ్రామాలలో పంచాయతీ ఎన్నికల హడావుడి కనిపించింది. సర్పంచు పదవులకు, వార్డుసభ్యుల పదవులకు పోటీచేసే వారు తమ మద్ధతుదారులతో కలిసి వచ్చి ఆయా కేంద్రాలలో నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.

రేపటి వరకు నామినేషన్లకు గడువు

జిల్లాలోని చొప్పదండి, గంగాధర, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలలోని 92 పంచాయతీలకు చెందిన 92 సర్పంచు పదవులు, 866 వార్డు సభ్యుల పదవుల కోసం మొదటి విడతలో డిసెంబరు 11న ఎన్నికలు జరుగనున్నాయి. నామినేషన్లు వేసేందుకు మూడు రోజులు గడువు ఇవ్వగా తొలిరోజే 92 సర్పంచు పదవులకు 92 నామినేషన్లు, 866 వార్డు సభ్యుల పదవులకు 86 నామినేషన్లు వచ్చాయి. చొప్పదండి మండలంలో 16 గ్రామపంచాయతీలలో 15 మంది సర్పంచు పదవుల కోసం నామినేషన్లు దాఖలు చేశారు. గంగాధర మండలంలో 33 పంచాయతీలు ఉండగా 28 నామినేషన్లు, రామడుగులోని 23 పంచాయతీల్లో 27 నామినేషన్లు, కరీంనగర్ రూరల్ మండలంలోని 14 పంచాయతీల్లో 10 నామినేషన్లు, కొత్తపల్లి మండలంలో 6 పంచాయతీల్లో సర్పంచు పదవులకు 12 నామినేషన్లు దాఖలయ్యాయి. చొప్పదండి మండలంలో 12 వార్డు సభ్యుల నామినేషన్లు, రామడుగు మండలంలో 12 వార్డుసభ్యుల నామినేషన్లు, కొత్తపల్లి మండలంలో 21 వార్డు సభ్యుల నామినేషన్లు, కరీంనగర్ రూరల్ మండలంలో 9 వార్డు సభ్యుల నామినేషన్లు, గంగాధర మండలంలో 32 వార్డు సభ్యుల నామినేషన్లు వచ్చాయి. శుక్ర, శనివారాల్లో నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30న నామినేషన్ల పరిశీలన జరుగనున్నది.

అదే రోజు సాయంత్రం చెల్లుబాటు అయిన అభ్యర్థుల నామినేషన్ల వివరాలను ప్రకటిస్తారు. వచ్చిన

2 లో

### గ్రామ పంచాయతీ ఎన్నికలు..

## రంగంలోకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్!



**హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :**తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందడి మొదలైంది. ఈ ఎన్నికలపై ఫోకస్ చేసిన బీఆర్ఎస్.. పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు డిసెంబర్ మొదటివారంలో ఫామ్ హౌస్ నుంచి నందినగర్ కు కేసీఆర్ మకాం మార్చనున్నట్లు సమాచారం. జిల్లాలు, నియోజకవర్గాల నుంచి వచ్చిన నేతలకు తెలంగాణ భవన్ లో ఆయన అందుబాటులో ఉంటూ వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలని భావిస్తున్నారట.

## గ్రూప్ 2 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో బిగ్ రిలీఫ్

**హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :** గ్రూప్ - 2 2019 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్ 2 ర్యాంకర్లకు సంబంధించి హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. 2019 సెలెక్షన్ లిస్ట్‌ను రద్దు చేస్తూ నవంబర్ 18న సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తమకు న్యాయం చేయాలంటూ పిటిషనర్లు ఇటీవల డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. దీనిపై ఈరోజు (గురువారం) హైకోర్టులో విచారణ జరుగగా.. డివిజన్ బెంచ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మెరిట్ లిస్ట్ చెల్లదు




అంటూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేస్తూ డివిజన్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

2 లో

## రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం




**హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని ఆయన్ని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి

2 లో

## ఇండస్ట్రీయల్ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదు

**హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :** ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని



ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

## ఎంపీ అరవింద్ షాకింగ్ కామెంట్స్

**నిజామాబాద్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :** బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లు ఒక పొలిటికల్ డ్రామా అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(గురువారం) నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఎంపీ అరవింద్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలని పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు అమలు చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తోందని విమర్శించారు.

పావలా వడ్డీకే కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పుకొచ్చారు. కేంద్ర నిధులతో గ్రామాల్లో అభివృద్ధి

2 లో



## ఢిల్లీ మళ్లీ ఊపిరి ఆడకుండా పోతోంద్..



జాతీయ రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం మరోసారి అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గురువారం ఉదయం నమోదైన సగటు గాలి నాణ్యత సూచీ 351కి చేరడం ద్వారా నగరమంతా 'తీవ్ర' వర్గంలోకి వచ్చేసింది. ఇది ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే స్థాయిగా పరిగణించబడుతుంది. పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలున్న వారు ఇంటి బయటకు రాకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఢిల్లీలోని బురారీ, ఆనంద్ విహార్, జహంగీర్‌పురి, ఐటీఓ, చాందినీ చౌక్ వంటి ప్రధాన ప్రాంతాల్లో 400కి దాటేసింది. కొన్ని చోట్ల 420-450 మధ్యలో కూడా రికార్డైంది. బుధవారం సాయంత్రం 327 వద్ద ఉన్న సూచీ రాత్రిపూట

2 లో

# రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం

అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ ఆయనకు సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

## గ్రూప్ 2 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో బిగ్ రిలీఫ్

అలాగే తదుపరి విచారణను ఆరు వారాలకు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. గ్రూప్-2 పరీక్షల ఫలితాలను 2019 అక్టోబర్ 24న టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే ఈ ఫలితాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొంతమంది అభ్యర్థులు సింగిల్ బెంచ్‌కు వెళ్లారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణలోకి తీసుకున్న సింగిల్ బెంచ్.. అప్పటి సెలక్షన్ లిస్ట్‌ను రద్దు చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫారసులకు అనుగుణంగా పునఃమూల్యాంకనం చేయాలని.. తరువాతనే అర్హులైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని.. ఎనిమిది వారాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని టీజీపీఎస్సీని సింగిల్ బెంచ్ ఆదేశించింది. దీనిపై పలువురు పిటిషనర్లు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా... సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేస్తూ ర్యాంకర్లకు డివిజన్ బెంచ్ ఊరటనిచ్చింది.

# ఎంపీ అరవింద్ షాకింగ్ కామెంట్స్

పనులు ఎందుకు చేయడం లేదని నిలదీశారు. కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరగుతున్నాయని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని విమర్శలు చేశారు. రైల్వే పనులకు నిధులు విడుదల చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు. రైల్వే పనులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిధులు ఇవ్వకుంటే నిరాహార దీక్ష చేస్తానని తాను ప్రకటించానని గుర్తుచేశారు. నిజామాబాద్ జిల్లాలో 10 ఆర్వోబీలు పూర్తి చేయాలనేది తన టార్గెట్ అని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

## ఢిల్లీ మళ్లీ ఊపిరి ఆడకుండా పోతోంద్..

మరింత పెరిగి ఉదయానికి 351కి చేరింది. తక్కువ గాలులు, ఉష్ణోగ్రత తగ్గడం, పొగమంచు వ్యాప్తి వల్ల కాలుష్య కణాలు చెదిరిపోకుండా ఒక్క చోటే చేరి ఈ పరిస్థితి తలెత్తింది.

అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే%ఔ% వరుసగా 21వ రోజు కూడా ఢిల్లీ %ూాు×% 300 పైనే నమోదవుతోంది. గత కొన్నేళ్లలో ఇంత ఎక్కువ రోజుల పాటు నిరంతరం 'తీవ్ర' స్థాయి కాలుష్యం ఉండటం ఇదే తొలిసారి. ఈ దీర్ఘకాల కాలుష్యం ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులు, ఆస్తమా, క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వం గ్రాప్-4 నిబంధనలను అమలు చేస్తున్నా, ట్రక్కుల ఎంట్రీ ఆంక్షలు, నిర్మాణ కార్యకలాపాల నిషేధం, ఆన్‌లైన్ తరగతులు వంటి చర్యలు ఇప్పటి వరకు పెద్దగా ఫలితం ఇవ్వలేదు. రైతులు పంట వ్యర్థాలు తగలబెట్టడం, వాహన కాలుష్యం, పరిశ్రమల నుంచి వెలువడే పొగలు కలిసి ఢిల్లీని మళ్లీ 'గ్యాస్ ఛాంబర్'గా మార్చాయి. ఈ పరిస్థితి ఎప్పటి వరకు కొనసాగుతుందనేది ఇప్పుడు అందరిలోనూ పెద్ద ప్రశ్నగా మారింది.

# నామినేషన్ల పర్వం షురూ

నామినేషన్లపై ఏవైనా ఫిర్యాదులుంటే అప్పీళ్లకు డిసెంబర్ 1న వీలుకలిగించారు. ఆ రోజు సాయంత్రం 5 గంటల వరకు కూడా అప్పీలు చేసుకునే అవకాశముంటుంది. డిసెంబరు 2న సాయంత్రం 5 గంటల వరకు అప్పీళ్ళను పరిష్కరిస్తారు. డిసెంబరు 3న అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునే వారికి మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశముంటుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు.

నామినేషన్ల సరళిని పరిశీలించిన కలెక్టర్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలాసత్పతి రామడుగు మండలంలోని వెదిర గ్రామపంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల్లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్లు వేసేందుకు వచ్చే వారికి హెల్ప్‌డెస్క్ ద్వారా సహకరించాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరుగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ దరఖాస్తు ఫారాలను తీసుకున్న వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి నామినేషన్ల దాఖలైన వివరాలను జిల్లా కేంద్రా నికి సకాలంలో పంపించాలని కోరారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయం

గ్రామపంచాయతీల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లోనూ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. పార్టీల గుర్తులేకుండా ఎన్నికలు జరుగుతున్నా అన్ని రాజకీయపార్టీల వారు తమ పార్టీకి చెందిన వారిని సర్పంచులుగా, వార్డుసభ్యులుగా గెలిపించుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను పల్లెపల్లెకు తీసుకెళ్లేందుకు వీలుకలుగుతుందనే భావనతో అన్ని రాజకీయపక్షాలు తమ మద్దతుదారులను గెలిపించుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. సర్పంచు పదవులకు, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసేందుకు ఆసక్తిచూపిస్తున్న వారితో సమావేశాలు నిర్వహించి పార్టీలో సభ్యుల మధ్య పోటీ ఉండకూడదని, పార్టీ నుంచి ఒకరిని మాత్రమే రంగంలోకి దించేందుకు వ్యూహరచన చేస్తున్నారు. ఎమ్మెల్యేలు కూడా తమ పార్టీ వారిని ముఖ్యంగా తమ మద్దతుదారులను తెరపైకి తెస్తున్నారు. ఆశావహుల్లో అవగాహన కుదరక ముందైతే నామినేషన్లు వేస్తున్నారు. తర్వాత పార్టీ స్థాయిలో కూర్చొండి చర్చించుకొని అవగాహనకు వచ్చే అవకాశమున్నట్లు చెబుతున్నారు. అన్ని పార్టీల్లోనూ పోటీచేయాలనుకుంటున్నవారు ఎమ్మెల్యేలను పార్టీ పెద్దలను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

# టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్‌లతో ప్రధాని మోదీ భేటీ..

కూడా ఒక క్రికెట్ బంతిపై సంతకం చేసి వారికి తిరిగి బహుకరించారు. ప్రతి క్రీడాకారిణితోనూ ఆయన ఫోటోలు దిగి, వారి విజయానికి శుభాకాంక్షలు తెలిపారు.దీపిక టి.సి. సారథ్యంలోని భారత జట్టు, ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో నేపాల్‌ను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో 27 బంతుల్లో 44 పరుగులు చేసిన ఫులా సరెన్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ టోర్నమెంట్‌ను భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించాయి.అంతకుముందు, భారత జట్టు విజయంపై ట్విట్టర్ (%శ%) వేదికగా ప్రధాని స్పందించారు. "అంధుల మహిళల టీ20 వరల్డ్ కప్ ప్రారంభ ఎడిషన్‌ను గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుకు అభినందనలు. ఈ సిరీస్‌లో అజేయంగా నిలవడం మరింత గర్వకారణం. మీ కఠోర శ్రమ, టీమ్ వర్క్, పట్టుదల భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం" అని మోదీ కొనియాడారు.

# దీక్షాదివస్ కేవలం పార్టీ కార్యక్రమం కాదు..!

## ఇది తెలంగాణ పోరాట గాథను ప్రజలకు గుర్తు చేసే రోజు: మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

- పీర్జాదిగూడ పార్టీ కార్యాలయంలో దీక్షాదివస్ సన్నాహక సమావేశం
- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లనున్న బీఆర్ఎస్




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** ఈ నెల 29వ తేదీన జరగనున్న "దీక్షాదివస్" కార్యక్రమం విజయవంతం చేసేందుకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధానకార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న నాయకుడు మహానేత కేసీఆర్ చేసిన గొప్ప పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత చేసిన త్యాగాలు మరియు ఉద్యమ నాయకత్వం చూపిన దీక్షలు, నిరాహార దీక్షలు, ఆత్మాహుతులు వంటి చారిత్రక ఘటనలను ప్రజలకు మరోసారి గుర్తుచేయడం.





ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, అమర వీరుల స్థూపాలకు పాలాభిషేకం, వృద్ధాశ్రాయాలలో పండ్లు పంపిణీ చేయడం, తెలంగాణ ఉద్యమ చరిత్ర యొక్క ఛాయ చిత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, 14డివిజన్ అధ్యక్షుడు జావిద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు,కిరణ్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్, జోగి రెడ్డి,శంకర్ గౌడ్ శ్రీరాములు గౌడ్ ప్రసాద్ అక్షత్,యాదవ్ మల్ల వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్ రాధాకృష్ణన్ రావు,జగన్ రెడ్డి,నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి,సోమేష్ గౌడ్, లింగారెడ్డి,అమర్ పటేల్ ,కృష్ణమూర్తి అంజయ్య నాగిరెడ్డి లక్ష్మీనారాయణ,శివరాజ్,అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్, క్రైసర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ శ్రీనివాసపురం కాలనీ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, నవంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** శ్రీనివాసపురంలోని శ్రీ శ్రీశ్రీ జగద్గురు శ్రీ మాత గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం లో శ్రీ సోమనాధేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ లో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు. కార్యక్రమం లో వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, ఎల్లా చారి, కోదండ రామాలయం టెంపుల్ డైరెక్టర్, ధ్వజస్తంభ ప్రతిష్ట దాత కొండ నాగరాజు, సంపత్, రాజేష్ దేవస్థానం సభ్యులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ స్టూడియోలో రిస్క్ సినిమా యూనిట్ తో జన్మదిన వేడుకలు జరుపుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్, నవంబర్ 27 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం తన జన్మదినోత్సవాన్ని అన్నపూర్ణ స్టూడియోస్‌లో రిస్క్ సినిమా యూనిట్‌తో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా సినిమా హీరో సందీప్ అశ్వ, దర్శకుడు గంటాడి కృష్ణ లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సినిమా యూనిట్ గుర్రం నర్సిములు, సునితా రెడ్డి లు పాల్గొని బిఎల్ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 'గిఫ్ట్ ఎ స్మైల్' ఇనిషియేటివ్ కింద మూడు చక్రాల స్కూటర్ ను అందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా నాచారం డివిజన్ కు చెందిన వికలాంగుడు శోభన్ కు 1,10,000/- ( లక్ష పది వేల రూపాయల ) వ్యయంతో మూడు చక్రాల జుపిటర్ స్కూటర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా అందజేయమైనది. అలాగే నాచారం డివిజన్ నాయకులు కార్యకర్తలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని లక్ష్మారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ కీలక సమీక్ష

తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

## రాజకీయాల్లోకి విద్యార్థులు రావాలి: నారా లోకేష్



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వెలగపూడి లో జరిగిన మాక్ అసెంబ్లీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు రాజకీయాల్లోకి ప్రవేశించి సామాజిక మార్పుకు ప్రతినిధులుగా వ్యవహరించాలని కోరారు. యువత ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుగ్గా భాగస్వాములు కావాలని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ బాధ్యతలను శ్రద్ధగా నిర్వర్తించాలని కూడా ఆయన సూచించారు.

# ధర్మసాగర్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదాల మారణహోమం!

## ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా?



**ధర్మసాగర్ ( నమస్తే హైదరాబాద్:)**
మన దేశంలో ఏటా లక్షలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వాలు నాయకులు, అధికారులు ఎవరికీ మనిషి ప్రాణం విలువ కనిపించడం లేదా అన్న ప్రశ్న ఆవేదనగా మారింది
ధర్మసాగర్ మండల పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ ప్రస్తుతం ప్రమాదాలకు అడ్డాగా మారింది
ప్రతీ నెలా చిన్నా%-%పెద్దా ప్రమాదాలు
ఎంతోమంది ఆసుపత్రుల పాలవుతున్నారు
మరికొందరు ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు
కొంతమంది అమాయకులు ప్రాణాల్నే కోల్పోయారు
ఇంత ప్రమాదాలు జరుగుతున్నా
ఎవరైనా స్పందించారా?
ఎవరైనా అక్కడికి వెళ్లారా?
అన్న ప్రశ్నలు ప్రజల్లో రగులుతున్నాయి.
స్వలాభ రాజకీయం ప్రజల ప్రాణాలకు విలువ లేదు?
నాయకులు ఎన్నికల సమయంలో ఓటు కోసం ఇళ్ల దాకా వస్తారు.
కానీ ప్రమాదాలు జరిగే ఔటర్ రింగ్ రోడ్ చూసేందుకు మాత్రం ఎవ్వరూ ముందుకు రావడం లేదు.
ప్రజల ప్రాణాల గురించి ఆలోచించకుండా,
నీకెంత %-% నాకెంత అనే చిల్లర రాజకీయాలే నడుస్తున్నాయా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
గ్రామాల్లో కమిట్మెంట్లు, సెటిల్మెంట్లు చూసుకునే నాయకులు
జిల్లాలో అసలు ప్రజల సమస్యలపై నోటివ్వరని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
“అలా అయితే ఏమిటి? ప్రజలు ఓటు వేసి ఎన్నుకుంటే నాయకులు మర్చిపోవాలా?”
అనే ఆవేదన పెల్లుబుకుతోంది.
ప్రజాస్వామ్యం అంటే ప్రజల ప్రాణాలకే రక్షణ కదా?
మన రాజ్యాంగం ప్రజలకు సమాన హక్కులు, భద్రత, రక్షణ హామీ ఇస్తుంది.
కానీ ఈ పరిస్థితులు చూస్తుంటే
రాజ్యాంగం అమలవుతోందా?
ప్రజల రక్షణ ఎక్కడుంది?
అన్న ప్రశ్నలను ప్రభుత్వం, నాయకులు తప్పించుకోలేరు.
ఔటర్ రింగ్ రోడ్ మీద:

1. వేగ నియంత్రణ బోర్డ్స్
2. స్ట్రీట్ లైట్స్
3. స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు
4. సీసీ కెమెరాలు

ట్రాఫిక్ పర్యవేక్షణ
తక్షణమే ఏర్పాటు చేయాల్సిన అత్యవసర పరిస్థితి.
ప్రజలు అడుగుతున్నారు:
“మా ప్రాణాలు విలువైనవేనా కాదా
ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కదిలి
ఔటర్ రింగ్ రోడ్ ప్రమాదాలు తగ్గించే చర్యలు తీసుకోకపోతేబి
ఇంకా ఎన్నో కుటుంబాలు కన్నీళ్లలో మునిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు

# ఘనంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు.

## గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ఎస్ నాయకులు..




**మేడిపల్లి ,నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. జన్మదిన వేడుక సందర్భంగా సాధన ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటలెక్చువల్లీ ఛాలెంజ్ ఇన్స్టిట్యూట్లో గురువారం నాడు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఆనందంగా డాన్సులు వేస్తూ, పాటలు పాడుతు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, శ్రేయోభిలాషులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజిలో 12 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణల పనులు చేపడుతున్నాం: ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

## -అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్





**ఉప్పల్, నవంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ కుమ్మరి బస్తీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను డి.ఈ. వినీల్ గౌడ్ ,ఏ ఈ రాజ్ కుమార్ గారితో కలిసి పరిశీలించారు.ప్రత్యేకంగా ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో 12 కోట్ల తో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమం లో సల్ల ప్రభాకర్ రెడ్డి , మాశెట్టి రాఘవేంద్ర, మినంపల్లి ఆండాలు , పొట్లూరి రమేష్, గుమ్మడేల్లి రాజేందర్, కన్నమైన నరేష్ ముదిరాజ్, గుమ్మడేల్లి కిషోర్, కుమ్మరి సాయి, పొట్లూరి నవీన్, పొట్లూరి లింగం, తీగ గిరి, శ్రీకాంత్, బాలు ,సాయి,పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్యానికి రాజ్యాం పునాది

## – బీజేపీ సీనియర్ నేత కంచి మహేందర్




**కూకట్ పల్లిబీ 27 నవంబర్ నిఘా న్యూస్** డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి మహానుభావునికి నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకి అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారి ఎన్నికల వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఒకరోజు దీక్ష చేపట్టారు. దీక్ష ప్రాంగణానికి పోలీసులు విచ్చేసి, శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసులు స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకొని, నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, డా. కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, నాయకులు జి. రమేష్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ అలంకార్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమకుమార్.



**కూకట్పల్లి ( నమస్తే హైదరాబాద్) :** గురువారం అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ లో నూతనంగా ప్రారంభమైన గుడివాడ అలంకార్ రెస్టారెంట్ యజమాని మిన్ను ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని మిన్ను కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ ని నిర్వాహకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ లో ప్రస్తావించిన కార్పోరేటర్ బండారు శ్రీవాణి

## రామంతపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క తొలగింపు చేపట్టిన అధికారులు





**ఉప్పల్, నవంబర్ 27 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతాపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క సమస్యపై పాలక మండలి సమావేశంలో లేవనెత్తిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు వినతి మేరకు అధికారులు చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టారు. ఈ మేరకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, ఎంట మాలజీ అధికారి మాధవరెడ్డి, నరేష్రెడ్డి, పాగింగ్ ఇంచార్జీ మహేందర్ తదితరులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్పొరేటర్ మాట్లాడుతూ చిన్న చెరువులో గుర్రపు డెక్క కారణంగా చెరువు పూర్తిగా కలుషితం అయ్యిందని, దీంతో స్పందించి అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. చెరువును పూర్తి స్థాయిలో అభి వృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులు పూర్తి చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు ముత్తినేని జగదీష్, బండారు వెంకటరావు, వెంపటి శ్రీనివాస్, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల్లో ఈడీ సోదాలు


**నమస్తే హైదరాబాద్** మెడికల్ కాలేజీల్లో అవినీతి, అక్రమాలు భారీ ఎత్తున చోటు చేసుకుంటున్నట్లు కేంద్ర దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలపై ఈడీ అధికారులు గురువారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గతంలో కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) పీజీ సీట్ల కేటాయింపులో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో ఇటీవల మెడికల్ కౌన్సిల్ సభ్యులతోపాటు మెడికల్ కాలేజీల ప్రతినిధులను సీబీఐ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అనంతరం తాజాగా ఈడీ అధికారులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి ఈ దాడులు నిర్వహించారు.మరో వైపు దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో సోదాలను ఈడీ అధికారులు చేపట్టారు. ఏపీ, తెలంగాణతో సహా 10 రాష్ట్రాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ తనిఖీల చేసే సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో మెడికల్ కాలేజీలు మాయ చేస్తున్నట్లు సీబీఐ తన సోదాల్లో గుర్తించింది. అలాగే ఎన్ఎంసీ ప్రమాణాలు పాటించకుండానే అనుమతులు పొందినట్లు ఈ సోదాల్లో కనుగొంది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వస్కుల శ్రీను



**కాజీపేట నవంబర్ 27 నమస్తే హైదరాబాద్** గ్రేటర్ వరంగల్ 46 డివిజన్ రాంపూర్ గ్రామంలో మునిగాల ఎల్లమ్మా ఇటీవల మరణించగా కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షులు వస్కుల శ్రీను కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం సహాయం చేసి కుటుంబానికి అండగా ఉంటా అని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 46 వ డివిజన్ రాంపూర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంద్ర సందీప్,గ్రామ ఉప అధ్యక్షులు అరేపెల్లి పవన్,మునిగాల భిక్షపతీ, సంద్ర కుమార్,మునిగాల యాదగిరి,సన్ని , మడికొండ గ్రామ ఇందిరమ్మ కమిటీ మెంబర్ఇందిరా భిక్షపతీ,బొజ్జ శ్రీను,నమ్మిండ్ల.రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నలుదిశలా తిరుమల ఆధ్యాత్మిక వైభవాన్ని చాటాలని సీఎం చంద్రబాబు ఆదేశం



**నమస్తే హైదరాబాద్ :** ప్రపంచం నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో పాటిస్తున్న అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రసాదాల తయారీ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాల్లో తిరుమల ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. ప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని, భక్తుల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వాడుకోవాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలని, టీటీడీ భక్తుల పోర్టల్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు.తిరుపతిలోని స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానం చేసి, వాటిని ఒక మోడల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలో అత్యుత్తమ నిర్వహణ ప్రమాణాలతో వీటిని తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులను 'శ్రీవారి సేవకులు'గా ఆహ్వానించి, వారి సేవలను ఈ ఆసుపత్రుల ద్వారా భక్తులకు, ప్రజలకు అందించేలా అవకాశం కల్పించాలన్నారు. మందులను నేరుగా తయారీదారుల నుంచే కొనుగోలు చేయాలని, అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను తక్షణమే ఆసుపత్రులకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. భక్తులకు సులభంగా సమాచారం అందించేందుకు అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు.రాబోయే వైకుంఠ ఏకాదశికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎం టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులు అన్ని భాషల్లోనూ దర్శనానికి రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని, వీలైనంత ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలన్నారు. తిరుమల కొండలపై జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దివ్య ఔషధవనం ఏర్పాటుతో పాటు వివిధ రకాల పుష్పజాతుల మొక్కలను నాటాలని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నిర్మించ తలపెట్టిన 5,000 దేవాలయాల డిజైన్లను మార్చి, వాటిలో ఆధ్యాత్మికత, ప్రశాంతత ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిర్మాణాలను టీటీడీ పాలకమండలి సభ్యులతో కూడిన కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. కొత్త ఆలయాలతో పాటు రాష్ట్రంలోని పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ ఆలయాల నిర్మాణం జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. అసోంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి 10 ఎకరాలు కేటాయించారని తెలుపగా, మరింత స్థలం కోసం తాను స్వయంగా మాట్లాడతానని సీఎం బదులిచ్చారు. దేశ, విదేశాల్లో నిర్మించే ప్రతి ఆలయం తిరుమల ప్రధాన ఆలయంతో అనుసంధానమై ఉండాలన్నారు. శ్రీవారి ఆస్తులు, ధనానికి పూర్తి జవాబుదారీతనం ఉండాలని, ఎక్కడా దుర్వినియోగానికి తావివ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని గట్టిగా సూచించారు. ఒంటిమిట్ట రామాలయానికి భక్తుల సంఖ్య పెరిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.సామాన్య భక్తులకు దర్శన సమయం తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం నిమిషానికి 8 మంది దర్శనం చేసుకుంటున్నారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దర్శన టికెట్, కాటేజీ బుకింగ్‌ను ఒకేసారి అందించడం ద్వారా దళారుల బెడదను అరికట్టామన్నారు. లడ్డూ నాణ్యత పెంచడంతో పాటు అన్నప్రసాదంలో వడ కూడా అందిస్తున్నామని, వంటశాలను ఆటోమేషన్ చేసి రోజుకు 2.75 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా ప్రణాళిక చేస్తున్నామని వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వెంకయ్య చౌదరి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీష్ రావు



**ఉప్పల్,నవంబర్ 27 (నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మధ్య నిరంతరంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న బండారి లక్ష్మారెడ్డి కి భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# సాధన ఇన్స్టిట్యూట్ లో సీనియర్ బిఆర్ఎస్ నేత గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు







**ఉప్పల్, నవంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం సాధన ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటలెక్చువల్లీ ఛాలెంజ్ ఇన్స్టిట్యూట్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పిల్లల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఆనందంగా డాన్సులు వేస్తూ, పాటలు పాడుతు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న బండారి లక్ష్మారెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ప్రజాసేవే దైవ సేవగా నమ్మే బి ఎల్ ఆర్ భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, శ్రేయోభిలాషులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

## -అభివృద్ధి ప్రదాత కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ప్రజానీకం






**ఉప్పల్, నవంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు మల్లాపూర్ లోని వి ఎన్ ఆర్ గార్డెన్ హాల్-1 లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజలు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు కాలనీ అసోసియేషన్ సభ్యులు వివిధ పార్టీల నేతల మధ్య ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మహిళ సోదరీమణులు , యువత ,%దీ=ూ% పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐపీఎస్ అధికారి సస్పెన్షన్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**నమస్తే హైదరాబాద్ :**సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. దీంతో వచ్చే ఏడాది మే నెలాఖరు వరకు సంజయ్‌పై సస్పెన్షన్ విధించినట్లు అయింది. సంజయ్ సస్పెన్షన్‌కు సంబంధించి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు నవంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక అందింది. దాంతో ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఆ కొద్ది రోజులకే సంజయ్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ కేసులో అరెస్టయిన సంజయ్..

# ఉప్పల్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్






**ఉప్పల్, నవంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భారీ కేకుతో పెద్ద ఎత్తున చిలుకానగర్ డివిజన్ నుండి ర్యాలీగా బయలుదేరి మల్లాపూర్ విఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బాణా సంచన కాల్చి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని చాలువాతో సత్కరించి భారీ కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని, ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ చిలుకానగర్ డివిజన్ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెదడు శక్తి పెంచాలంటే కుడి, ఎడమ గుణాల సమతౌల్యం ఎందుకు అవసరం?



**నమస్తే హైదరాబాద్ :** కొద్ది మంది "నేను ఎడమ మెదడుతో ఆలోచిస్తాను" లేదా "నేను కుడి మెదడుతో ఆలోచిస్తాను" అని చెబుతారు. కానీ వాస్తవానికి, మన మెదడు ఒక ఆర్కెస్ట్రా లాంటిది, ఇరు భాగాలు సమన్వయంగా పనిచేస్తేనే మన ఆలోచనలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యాలు పూర్తిగా మెరుగుపడతాయి. ఒక వైపు మాత్రమే ఎక్కువగా ఉపయోగిస్తే, మన సామర్థ్యం సగం మాత్రమే పనిచేస్తుందేమో.మన మెదడును ప్రధానంగా ఎడమ అర్ధగోళం మరియు కుడి అర్ధగోళం అనే రెండు భాగాలుగా విభజించవచ్చు. ఎడమ మెదడు తార్కిక ఆలోచన, భాష, విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, క్రమబద్ధత వంటి పనులను నిర్వర్తిస్తుంది. ఇది వాస్తవాలు, వివరాలను ప్రాసెస్ చేస్తుంది. కుడి మెదడు %ష్ట్రఱఅస్త్రవస్త్రవఅ% సృజనాత్మకత, కళ, భావోద్వేగాలు, ఊహ, సమగ్ర దృక్పథం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది.కేవలం తార్కికత (ఎడమ) లేదా భావోద్వేగాల (కుడి) ఆధారంగా జీవితం నడపలేం. ఒక సృజనాత్మక ఆలోచన విజయవంతం కావాలంటే, దాన్ని అమలు చేయడానికి తార్కిక ప్రణాళిక అవసరం. కుడి-ఎడమ భాగాల సమన్వయం మాత్రమే మన ఆలోచనలను సంపూర్ణంగా, సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది.సమతుల్యత సాధించడానికి మనం కొన్ని మార్గాలను అనుసరించవచ్చు. సంగీతం నేర్చుకోవడం, కొత్త భాషలు, చదరంగం వంటి వ్యూహాత్మక ఆటలు సృజనాత్మకత మరియు తార్కికతను కలిపే విధంగా ఉంటాయి. శారీరక వ్యాయామాలు కూడా రెండు చేతులను సమన్వయంగా ఉపయోగించే పనులు, ఉదాహరణకు వాయించడం లేదా గీయడం, ఇలా చేయడం ద్వారా మెదడులో ఇరు భాగాల సమన్వయం పెరుగుతుంది. అలాగే మైండ్‌ఫుల్‌నెస్ ధ్యానం ద్వారా భావోద్వేగాలను (కుడి) మరియు తార్కిక ఆలోచనలను (ఎడమ) విశ్లేషించడం కూడా సమతుల్యత సాధించడంలో సహాయపడుతుంది.న్యూరోసైన్స్ పరిశోధనల ప్రకారం, "కేవలం కుడి లేదా ఎడమ మెదడుతో ఆలోచించే వ్యక్తి" అన్న భావన కేవలం ఉపమానం మాత్రమే. ప్రతి వ్యక్తి ప్రతి పనికి రెండు మెదడు భాగాలను ఉపయోగిస్తాడు, కానీ కొంతమందిలో కొన్ని పనులలో ఒక భాగం ఎక్కువ చురుకుగా ఉంటుంది.

# ఇందిరమ్మ ఇండ్లను శంకుస్థాపన చేసిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ





**కాజీపేట్ నవంబర్ 27 నమస్తే హైదరాబాద్** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 63వ డివిజన్లోని శివాలయం వీధిలో ఇంద్రమ్మ ఇల్లును శంకుస్థాపన చేస్తున్న స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు ఒక పెద్ద వరం ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవారికి సొంతింటి కలను నెరవేర్చింది ప్రజా ప్రభుత్వం రేవంతన్న ప్రభుత్వం అడగంగానే అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తానని ప్రతి పేదవాడు సొంతింటిలో ఉండాలని గృహ సంకల్పంతో పనిచేస్తున్న మా అన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కార్పొరేటర్ గారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆరూరి సాంబయ్య క్రాంతి భరత్ రాజ్ గుంటి కుమార్ స్వామి పోగుల రాకేష్ పల్లపు నవీన్ తదితరులు పాల్గొన్నారు

# గుంతలు పడ్డ రోడ్లు.. ప్రశ్నిస్తే కేసులు




**నమస్తే హైదరాబాద్ :** గత వైసీపీ ప్రభుత్వం అంటే.. గుంతలు పడ్డ రోడ్లు, మరమ్మతులకు నోచుకోని కాల్వలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులే గుర్తుకు వస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. గత ప్రభుత్వం నుంచి కూటమి ప్రభుత్వానికి అప్పులు, సమస్యలు మాత్రమే వారసత్వంగా లభించాయని తెలిపారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోడు గ్రామంలో బుధవారం పవన్ కల్యాణ్ పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఉన్నవారిని ఉద్దేశించి ప్రసంగించారు. వైసీపీకి అనుకూలంగా ఉండే కొన్ని పత్రికలు కూటమి ప్రభుత్వం 16 నెలల కాలంలో ఏం చేసిందని ప్రశ్నిస్తున్నాయని, గత ప్రభుత్వంలా దోచుకోవడం లేదని మాత్రం తాను చెప్పగలనన్నారు. అప్పటిలా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదని, సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదని, ఉద్యోగులకు సకాలంలోనే జీతాలు ఇస్తున్నామని, అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని, పెన్షన్లు గత ప్రభుత్వం కంటే బాగా ఇస్తున్నామని సమాధానం ఇవ్వగలనన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నాయకుల్లో మార్పు రాలేదని, వాళ్ల బుద్ధి మారడం లేదన్నారు. "రాజోలు గడ్డ నుంచి చెబుతున్నా.. 2029లో మీరు రారు. అలాంటి ఆశలు పెట్టుకోకండి. అది జరగదు." అని వైసీపీ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కొబ్బరిచెట్టు వేసి పెంచితే 15ఏళ్లకు గానీ కాపు కాయదని, అలాగే మీరు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి 15ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోనే ఉంచాలని యువతను కోరారు. "కోనసీమలో కొబ్బరిచెట్టును ఇంటికి పెద్దకొడుకులా చూసుకుంటారు. కూటమి ప్రభుత్వాన్ని మీరు పెద్దకొడుకులా కాపాడితే ఆ పెద్దకొడుకే మీకు భవిష్యత్తు ఇస్తాడు" అని తెలిపారు. జన్-జీ యువత ఆలోచనలో చాలా మార్పు వచ్చిందని, అబద్ధపు హామీలతో వారిని మోసం చేయలేమని పేర్కొన్నారు. అందువల్లే బిహార్ ఎన్నికల్లో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపినా ఆర్జేడీని చిత్తుగా ఓడించారన్నారు. నిధులు లేకపోయినా, ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా, వేల కిలోమీటర్ల మేర రోడ్లు వేస్తున్నామనీ, పల్లెల రూపురేఖలు మారుస్తున్నామని తెలిపారు. ఛానల్ ఫాలో అవ్వండి కోనసీమ కేరళ స్థాయి సత్తా ఉన్న ప్రాంతమని, ఇక్కడ బ్యాక్ వాటర్‌తో కేరళ తరహా టూరిజాన్ని అభివృద్ధి చేయవచ్చునని, మన దర్శక, నిర్మాతలు షూటింగుల కోసం కోనసీమను ఎన్నుకుంటే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని గ్రామాల ముఖ చిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తొలిదశలో 4వేల కిలోమీటర్ల రోడ్డు వేశామని, ఇప్పుడు 2.0.లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులను చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ప్రకటించారు. కొబ్బరి బోర్డు ఏర్పాటుకు కోరతా.. పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం మలికిపురం మండలం కేశనపల్లి, చింతలమోరి, శంకరగుప్తం గ్రామాల ప్రజలను కలిశారు. అక్కడ డ్రెయిన్‌ల నుంచి సముద్రపునీరు ఎగదన్నడం వల్ల నిర్జీవంగా మారిన కొబ్బరిచెట్లను పరిశీలించారు.

# పైరసీ సినిమా చూస్తున్నారా? జాగ్రత్త తప్పదు!





**నమస్తే హైదరాబాద్ :** పైరసీ.. పైరసీ.. పైరసీ. చాలామందికి ఈ పదం తెలిసినదే. కానీ ఇటీవలి రోజులలో తెలుగు రాష్ట్రాల్లో ఇది మెయిన్ టాపిక్ అయింది. దీనికి కారణం 'ఐ బొమ్మ' రవి అరెస్ట్.అతను చేసిన తప్పును పక్కన పెట్టితే, అసలు పైరసీ అంటే ఏమిటి? ఎప్పటి నుంచి ఇది ఉందో, మరియు పోలీసులు ఎందుకు దీన్ని అరికట్టలేకపోతున్నారో తెలుసుకుందాం.పైరసీ కొత్త విషయం కాదు. 1990-2000లలో వ్యక్తిగత కంప్యూటర్ల వాడకం ప్రారంభమవుతుండగా, మొదట ఫ్లాపీ డిస్క్‌లలో సమాచారం కాపీ చేసేవారు. తర్వాత వీసీడీలు, డీవీడీలు వచ్చాయి. థియేటర్ ప్రింట్లను కూడా కాపీ చేసి ఇళ్లలో చూసేవారు. 2010 తర్వాత మెమొరీ కార్డులు, 2020 తరువాత స్మార్ట్‌ఫోన్లు, పెన్ డ్రైవ్‌లు వచ్చాయి. ఇప్పుడు, కొన్ని వెబ్‌సైట్లలో మాత్రమే ఇంటర్నెట్ కనెక్షన్ ద్వారా సినిమా ఉచితంగా చూడవచ్చు.తీరికగా చెప్పాలంటే, పైరసీ చూడటం నిబంధనల ప్రకారం తప్పు. ఉచితంగా సినిమా అందుతుందని వాదించినా, దీని ద్వారా మీ వ్యక్తిగత సమాచారం హ్యాకర్లు లేదా సైట్ నిర్వాహకుల చేతికి వెళ్ళవచ్చు. స్మార్ట్‌ఫోన్‌లో పైరసీ సైట్ ఓపెన్ చేసినప్పుడే, మొబైల్‌లో ఉన్న మీ ఇమెయిల్ ఐడీ, ఇతర వివరాలు అప్రమత్తం లేకుండా స్టోర్ అయ్యే అవకాశం ఉంది. ఈ వివరాలు డార్క్ వెబ్‌లో అమ్మబడితే, అవి రకరకాల సమస్యలకు కారణమవుతాయి. ఫోన్ కాల్స్, తెలియని వ్యక్తుల నుంచి సందేశాలు, వ్యక్తిగత వివరాల దుర్వినియోగం వీటిలో ఒక భాగం. కాబట్టి పైరసీ సైట్లను లేదా అనుమతి లేని లింక్స్‌ను ఓపెన్ చేయడం ప్రమాదకరం.పైరసీ పద్ధతులు కాలంతో మారుతూ వచ్చాయి. మొదట థియేటర్‌లో సినిమాను రికార్డ్ చేసేవారు, తర్వాత డీవీడీ, మెమొరీ కార్డుల ద్వారా కాపీ చేసేవారు. ఇప్పుడు సర్వర్‌లను హ్యాక్ చేసి హెచ్‌డీ ప్రింట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవడం సాధ్యం. 'ఐ బొమ్మ' రవి కేస్‌లో కూడా సినిమా రిలీజ్‌కి ముందే సర్వర్‌లను హ్యాక్ చేసి, పైరసీ సైట్లలో అప్‌లోడ్ చేశారు.పైరసీ ఫైనాన్షియల్ ప్రయోజనం కూడా ఇస్తుంది. సినిమా ప్లే అవుతుండగా, సైట్లలో గేమింగ్, బెట్టింగ్ యాప్‌ల యాడ్స్ ద్వారా డబ్బు సంపాదిస్తారు. కానీ వీటి వల్ల వినియోగదారులకు, పరిశ్రమకు భారీ నష్టం ఉంటుంది. 2023లో భారతీయ సినిమా పరిశ్రమపై పైరసీ వల్ల ?22,400 కోట్ల నష్టం కలిగినట్లు అంచనా. వీటిలో థియేటర్లు కోల్పోయిన రూ.13,700 కోట్లు, ఓటీటీలపై రూ.8,700 కోట్లు. టాలీవుడ్‌లో 2023లో మాత్రమే ?3,700 కోట్ల నష్టం కలిగింది.ఇలాంటి పరిస్థితుల్లో, పోలీసులు పైరసీ సైట్లను అరికట్టడం సవాలుగా మారింది. ప్రపంచంలో 200కి పైగా వెబ్‌సైట్లు తెలుగు సినిమాలను అక్రమంగా అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను అరికట్టడానికి రెండు సంవత్సరాల క్రితం సినిమాటోగ్రఫీ చట్టాన్ని సవరించింది. దీని ప్రకారం పైరసీ చేసిన వారికి మూడేళ్ల జైలు, మూడు లక్షల రూపాయల నుంచి నిర్మాణ వ్యయంలో 5% వరకు జరిమానా విధించవచ్చు. అయినా, పైరసీ కొనసాగుతోంది.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన పార్లమెంటరీ పార్టీ సమావేశం

**అమరావతి, నవంబర్ 27:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం రాజధాని అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యా రు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన ప్రయోజనాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చిస్తున్నారు.మరో వైపు ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. దీంతో ఏపీలో అభివృద్ధికి కేంద్రం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి డిసెంబర్ 19వ తేదీతో ముగుస్తాయి. 2014లో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆయన అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఇది అత్యంత తక్కువ కాలం. అంటే కేవలం 19 రోజులు మాత్రమే ఈ సమావేశాలు జరగనున్నాయి.



# వైసీపీపై నాదెండ్ల సీరియస్



విజయవాడ, నవంబర్ 27: రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు.

మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

75 కిలోల బస్తాకు 1792 రూపాయల మద్దతు ధర తాము ఇస్తామని ప్రకటిచారు. 30 వ తేదీ వరకు ఏపీలో వర్షాలు లేవని.. ఆ తర్వాత ఐదు జిల్లాల్లో వర్ష సూచనలు ఉన్నాయన్నారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దళారులు చేసే మోసాలు నమ్మవద్దని.. వారిని తరిమికొట్టాలని రైతులను కోరారు. 24 వేల ట్రక్స్.. ధాన్యం తరలింపుకు జీపీయస్‌తో సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాల నుంచి కౌలు రైతులను ఆదుకునేందుకు టార్‌ఫాల్స్‌ను కూడా పూర్తిగా సిద్ధంగా ఉంచామని చెప్పారు. అబద్ధాలు నమ్మి.. తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. సివిల్ సప్లయిస్ శాఖ రైతుల కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. క్యాబినెట్ సమావేశం తర్వాత కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మరోసారి పర్యటించి రైతులకు భరోసా ఇస్తామని మంత్రి తెలిపారు.రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్ధపు కథనాలు పత్రికలలో రాస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రాప్ నమోదు మేరకు ఆ పొలంలో వచ్చే దిగుబడిని పూర్తిగా కొనేందుకు తాము రెడీ ఉన్నట్లు వెల్లడించారు. ఫైన్ క్వాలిటీ రైస్‌కు ప్రాధాన్యత ఇచ్చి.. మధ్యాహ్న భోజన పథకానికి వాడుతున్నామన్నారు. ఆ పంట ఎక్కడ ఉన్నా.. ప్రతి బస్తా కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పామన్నారు. రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే బుద్ధి చెప్పాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## తుపాను అలర్ట్: దిత్వాహ్ 30 నుంచి ఉత్తరం, తూర్పు రాష్ట్రాలకు భారీ వర్షాలు



**నమస్తే హైదరాబాద్ :** నైరుతి బంగాళాఖాతం మరియు దానికి చేరే శ్రీలంక తీరంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'దిత్వాహ్' తుపానుగా మారింది అని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపాను కోసం యెమెన్ దేశం "దిత్వాహ్" అని నామకరణం చేసింది.ప్రస్తుతం తుపాను ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాల వైపు కదులుతున్నది. గడిచిన ఆరు గంటల్లో ఇది గంటకు 15 కి.మీ వేగంతో ప్రయాణిస్తోంది. దిత్వాహ్ తుపానం ట్రింకోమలీ (శ్రీలంక)కి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు చేరే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.భారత వాతావరణ శాఖ (%×వీణ%) ప్రకారం, ఈ తుపాను ఉత్తర-వాయువ్య దిశలో మెల్లగా కదులుతోంది. నవంబర్ 30న ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను చేరే అవకాశం ఉంది.వాతావరణ హెచ్చరికలు

లిఆంధ్రప్రదేశ్: ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయబడింది. ఈ ప్రాంతాల్లో 20 సెం.మీ.కు పైగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

లితమిళనాడు: నవంబర్ 27 నుండి 30 వరకు అనేక జిల్లాలకు ఆరెంజ్ మరియు ఎల్లో అలర్ట్‌లు జారీ అయ్యాయి. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.దిత్వాహ్ ( పేరుకు అర్థం."దిత్వాహ్" అనే పేరును యెమెన్ దేశం సూచించింది. ఇది యెమెన్‌లోని సోకోత్రా దీవిలోని ప్రసిద్ధ తీర ప్రాంతం, కు సంబంధించినది. పేరు అర్థం ప్రకారం, ప్రకృతి సౌందర్యం, ప్రశాంతత, నీలిరంగు సముద్రపు లగూన్ అని భావించవచ్చు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో షాకింగ్ మలుపు





**నమస్తే హైదరాబాద్ :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొనసాగుతున్న సీబీఐ%-%సిట్ దర్యాప్తులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఇప్పటి వరకు లడ్డూ తయారీకి నెయ్యి మరియు ఇతర పదార్థాలు సరఫరా చేసిన కాంట్రాక్టర్లపైనే దర్యాప్తు కేంద్రీకరించిన సీబీఐ, వరుసగా అరెస్టులు చేస్తూ వచ్చింది. అయితే ఈరోజు తొలిసారి ఒక టీటీడీ అధికారిని అరెస్టు చేయడంతో దేవస్థానంలో పెద్ద చర్చకు దారితీసింది.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కొనసాగుతున్న ఈ దర్యాప్తులో, టీటీడీ కొనుగోలు విభాగంలో జీఎంగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యాన్ని సీబీఐ అరెస్టు చేసినట్లు సమాచారం. దీంతో కల్తీ నెయ్యి కేసులో అరెస్టుల సంఖ్య పదికి చేరింది. ఇదివరకు టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో పాటు, మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డిని కూడా సిట్ విచారించగా, సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను అరెస్టు చేసింది.గత ప్రభుత్వ కాలంలో లడ్డూ తయారీ కోసం ఇతర రాష్ట్రాల డెయిరీలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు ఇవ్వగా, అవి పాలతో కాకుండా రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని అందించారని సిట్ గుర్తించింది. ఇలాంటి నెయ్యితో తయారైన సుమారు 20 కోట్ల లడ్డూలు భక్తులకు పంపిణీ అయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ఇటీవలే మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనే సిట్ విచారణ చేపట్టింది.ఈ నేపథ్యంలో, టీటీడీ ఉద్యోగి సుబ్రహ్మణ్యంపై చర్యలు తీసుకుని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన సుబ్రహ్మణ్యాన్ని నెల్లూరు కోర్టులో హాజరుపర్చేందుకు సీబీఐ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటివరకు దేవస్థానం బయట ఉన్న సరఫరాదారులపైనే కేంద్రీకృతమైన దర్యాప్తు, ఇప్పుడు టీటీడీ లోపలి అధికారులపై కూడా సాగటం సంచలనంగా మారింది. దీంతో ఇటీవల విచారించిన వైవీ సుబ్బారెడ్డి, మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి వంటి వారిపై కూడా అరెస్టుల అవకాశం ఉందా అనే చర్చ తీవ్రంగా నడుస్తోంది.

# ఈ నెల 29 నుంచి తిరిగి కురిసే వర్షాలు

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో చలి తీవ్రత మళ్లీ పెరుగుతోంది. రాష్ట్రంలో చలిలో "పులి" మళ్లీ పంజా విసురుతున్నట్లుంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు తగ్గుతూ, సాయంత్రం 5%-%6 గంటల తర్వాత రాష్ట్రంలో ప్రజలు చలితో గజగజ వణికిపోతున్న పరిస్థితి నెలకొంది. ఉదయం 9 గంటలకైనా చలి ప్రభావం కొనసాగుతూనే ఉంది. పల్లెలు, పట్టణాలు రెండూ చలి తీవ్రతను ఒకే రీతిలో అనుభవిస్తున్నాయి.ఈ నేపథ్యంలో, భారత వాతావరణ శాఖ (%×వీణ%) తెలంగాణలో వర్షాల అవకాశంపై హెచ్చరిక జారీ చేసింది. ఈ నెల 29 నుంచి వర్షాలు పడే అవకాశం ఉంది. అంతేకాక, ఈనెల 30 న కొన్ని జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని సంబంధిత జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేయబడ్డాయి.ప్రస్తుతం చలి తీవ్రత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం అయితే బయటకు రావడం కష్టంగా మారింది. ఉదయం 9 గంటలకు కూడా చలి ఇంకా ఎక్కువగా ఉంది. వాతావరణ శాఖ ప్రకారం రాబోయే రెండు రోజులలో చలి మరింత పెరగబోతోంది.ఇక వాతావరణ అంచనాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతంలో ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో ఏర్పడిన తుపాను ఉత్తర-వాయువ్య దిశలో కదులుతూ, రాబోయే 12 గంటల్లో బలపడే అవకాశం ఉంది. ఈ తుపానా ప్రభావంతో తెలంగాణలో 29, 30 తేదీల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసినప్పటికీ చలి తీవ్రత తగ్గే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. నవంబర్ 30 నుండి డిసెంబర్ 1 వరకు పలు జిల్లాల్లో మోస్తారు నుంచి



భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.ఈ మేరకు భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, చలి కారణంగా చిన్నారులు, వృద్ధులు, రోగులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

# భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు



మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జిద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూమంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని అన్నారు.తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, 2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు.మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. ప్రజలు నా పనిని గుర్తించినప్పుడే నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటూ, కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దాం అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కోరిందేమిటి? ఇచ్చిందేమిటి? జిల్లా అడిగితే మండలంతో సరిపెట్టిన ప్రభుత్వం

ప్రజాభీష్టం మేరకే విభజన, వారి అవసరాలు, పరిపాలనా సౌలభ్యం కోసమే కొత్త జిల్లాల ఏర్పాటు అంటూ గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఆదోని ప్రాంతానికి తీరని అన్యాయం చేసింది. ఆదోని జిల్లా కోసం ఉద్యమించిన ప్రజలకు నిరాశ మిగలగా.. అసలు కోరని పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా మార్చేశారు. 65 సంవత్సరాలుగా ఆదోని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కన్నా ముందే ఆదోని జిల్లా డిమాండ్ పుట్టిందన్నది జగమెరిగిన సత్యం. కానీ ఈ డిమాండ్‌ను నాటి, నేటి పాలకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలమయ్యారు. ఫలితంగా జిల్లా ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నా కూడా ఆ కోరిక నెరవేరలేదు. ఎమ్మెల్యేలు, నాయకులు ఏకతాటిపైకి రాకపోవడంతో కరువుకు కేరాఫ్‌గా ఉన్న పశ్చిమప్రాంతం జిల్లాకు నోచుకోలేదు. మరో వాస్తవం ఏమిటంటే... ఆదోని జిల్లా ప్రస్థావన అసలు మంత్రుల కమిటీలో చర్చకే రాలేదు. ఆదోని ప్రాంత ప్రజల ఎదుట 'ఆదోని జిల్లా తెస్తాం.. ప్రాణాలైనా అర్పిస్తాం...' అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన నేతలు ఇప్పుడు ఎక్కడున్నారో మరి? మొత్తం మీద తాము జిల్లా కోరితే.. ఒక్క మండలం కేటాయించి సరిపుచ్చడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలాల ఏర్పాటు కోసం గురువారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లాలో ఆదోని మండలం విభజించి.. కొత్తగా 17గ్రామాలతో పెద్ద హరివాణం మండలం ఏర్పాటుకు గెజిట్ విడుదల చేశారు. కొత్త మండలం ఏర్పాటుపై అభ్యంతరాలకు నెల రోజుల్లోగా తెలియజేయాలని అందులో పేర్కొ న్నారు. ఆదోని జిల్లా చేయాలని ఇక్కడి ప్రజలకు బలంగా సెంటిమెంటు ఉంది. అదే క్రమంలో 46 గ్రామాలతో అతి పెద్ద మండలంగా ఉన్న ఆదోనిని మూడు మండలాలుగా విభజించాలని ప్రజలు డిమాండ్ చేశారు. 65 ఏళ్ల కల ఆదోని జిల్లా సాకారం చేయాలంటూ రిలే నిరా హారదీక్షలు చేస్తున్నారు. జిల్లా విషయమే మంత్రివర్గ ఉపసంఘం పట్టించుకోలేదు. ఆ ప్రతిపాదనే తీసుకురాలేదు. అంతేగాకుండా ఆదోని, ఆదోని అర్బన్, పెద్దహరివాణం, పెద్ద తుంబళం నాలుగు




మండలాలుగా విభజించాలని ప్రజలు, రాజకీయ నాయకులు కోరారు. ప్రజల ఆకాంక్షకు విరుద్దంగా పెద్దహరివాణం కేంద్రంగా 17 గ్రామాలతో కొత్త మండలం ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం కొసమెరుపు. ఇక ఆదోని మండలంలో 29 గ్రామాలు మిగులుతున్నాయి. జిల్లాలో అతిపెద్ద మండలంగా ఉన్న ఆదోని, పెద్దహరివాణం మండలాలుగా విడిపోవడంతో జిల్లాలో మండలాల సంఖ్య 26 నుంచి 27కు చేరనుంది. మండల విభజనలో లోపించిన పారదర్శకత ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివాణం మండలం చేయడం అభినందనీయమే. అయితే మండల నైసర్గిక స్వరూపాన్ని పరిశీలిస్తే.. పలు గ్రామాలకు మండలం అత్యంత దూరంగా ఉంటుంది. ఆదోనికి పెద్దహరివాణం దాదాపు 20కిలో మీటర్ల దూరంలో ఉంది. కొత్తగా ఏర్పడిన మండలంలోకి ఆదోనికి 3, 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం, చాగి, ధనాపురం, నాగనాతనహల్లి, మదిరే, కడితోట గ్రామాలను కల్పడం విమర్శలకు తావిస్తోంది. ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఆదోనికి చేరుకుని అక్కడి నుంచి పెద్దహరివాణం వెళ్లాల్సి ఉంటుంది.

# కూటమి నేతల సన్నాహక సమావేశం



**నమస్తే హైదరాబాద్ :** నిడమర్రు నవంబరు 27డిసెంబరు ఒకటిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్ల నిమిత్తం ఉంగు టూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కూటమి నేతలు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కూటమి పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. జనసమీకరణ, రూట్ మ్యాప్, సభ వద్ద ప్రజలకు సౌకర్యాలు తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయడా నికి గ్రామ, మండలస్థాయిల వారీగా సమావేశాలు నిర్వహించాలన్నారు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని మాట్లాడుతూ సీఎం పర్యటనలో భాగంగా హెలీప్యాడ్ , రైతన్న మీకోసం, గొల్లగూడెంలో ఎంపిక చేసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీపై రేపటి లోగా స్పష్టత వస్తుందన్నారు. బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీరాణి మాట్లాడు తూ సీఎం పర్యటన ఉంగుటూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు. కూటమి నేతలు ముత్యాలస్వామి, తోట శ్రీను, నిమ్మల దొరబాబు, పి.రాంబాబు,జ్యోతి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు. కాగా సీఎం సభాస్థలి ప్రాంగణాన్ని ఎమ్మెల్యే ధర్మరాజు, గన్ని, ఆర్డీవో, డీఎస్పీ పరిశీలించారు.

సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష డిసెం బరు ఒకటిన ఉంగుటూరు మండలంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధి కారులతో గురువారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీ క్షించారు. మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు సీఎం సామాజిక పెన్షన్ల పంపిణీ, బంగారు కుటుంబాలు, మార్గదర్శకులతో సమావేశమయ్యే అవకాశం ఉ ందన్నారు. అనం తరం బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. గొల్లగూడెం, గోపీనాథపట్నంల్లో సీఎం పాల్గొనే కార్యక్రమాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాల న్నారు. హెలీప్యాడ్, సభాస్థలి ప్రాంతాలను అధికారులు పరిశీలించి ప్రతిపాదనలను సమర్పించాల న్నారు. జేసీ ఎంజే అభిషేక్ గౌడ, జడ్పీ సీఈవో శ్రీహరి, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సొంతిల్లు-ఇంటి స్థలం కోసం దరఖాస్తుల వెల్లువ

**నమస్తే హైదరాబాద్ :** ఏలూరుసిటీ, నవంబరు 27 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గ్రామీణ ప్రాం తాల్లో ఇళ్ల నిర్మాణానికి, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్)%-% ఎన్టీఆర్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. అర్హులను గుర్తించేందుకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చి ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారు. జిల్లాలో వెల్లువలా దరఖాస్తులు వచ్చి పడుతున్నాయి.

కొత్తగా ఇళ్లకు, ఇళ్ల స్థలాలకు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 30వ తేదీ వరకు గడువు ఇచ్చారు. ఇప్పటికే జిల్లాలో 22,388 దర ఖాస్తులు వచ్చాయి. సొంత స్థలం ఉండి అక్కడే నిర్మాణం చేపడతామనే వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తారు. అసలు స్థలం లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో మూ డు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణాన్ని చేపడ తారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాలను అసం పూర్తిగా పూర్తి చేసిన వారికి మిగిలిన భాగం పూర్తి చేయ డానికి దరఖాస్తులు కోరుతున్నారు. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

ఇళ్ల నిర్మాణంలో లబ్దిదారుల ఎంపిక పకడ్బంధీగా జరి గేలా కేంద్ర ప్రభుత్వం ఆవాస్ప్లస్ అనే ప్రత్యేక యాప్ను తీసుకొచ్చింది. రాష్ట్రంలో అర్హులను గుర్తించే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసి స్టెంట్, గృహనిర్మాణ శాఖ ఏఈలకు ప్రభుత్వం అప్పగించిం ది. వీరు ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తించాలి. దరఖాస్తు దారు ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇల్లు, లొకేషన్ ఫొటోలు యాప్లో అప్లోడ్ చేస్తారు, కొత్తగా ఎక్కడ ఇంటి నిర్మాణం చేపడతారో ఆ స్థలాన్ని ఫొటో తీస్తారు. దరఖాస్తుదారు ఫొటోను యాప్లో అప్లోడ్ చేస్తారు. ముఖ గుర్తింపును యాప్ క్యాప్చర్ చేసిన వెంటనే ఆధార్ కార్డు ఆటోమేటిక్గా డిస్ప్లే అవుతుంది. జాబ్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుంటారు. దరఖాస్తుదారుల్లో మొదట అత్యం త పేదలకే ఇల్లు మంజూరయ్యేలా యాప్ను కేంద్ర ప్రభు త్వం డిజైన్ చేసింది. యాప్లో నమోదైన వివరాల ఆధా రంగా అర్హుల జాబితా సిద్ధం కానుంది. ఒంటరి మహిళలు, వితంతువులకు



ప్రాధాన్యం ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్ ద్వారా నమోదు చేసిన వారి వివరాలను కేంద్రానికి నివేదిం చనున్నారు, అక్కడ మరోసారి పరిశీలించి తుది జాబితాకు అనుగుణంగా ఇల్లు మంజూరు అవుతుంది.

నెలాఖరు వరకు గడువు

ఇంటి స్థలం ఉండి ఇల్లులేని వారు, అసలు ఇంటి స్థలం లేనివారు, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారిలో అర్హులు ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే జిల్లాలో 22, 388 దరఖాస్తులు వచ్చాయి. అర్హులైన వారిని ఎంపిక చేసి ఇల్లు, ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తారు. ఇంకా మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో అర్హులు దరఖాస్తు చేసుకోవాలి.

# లక్ష్యం ఎక్కువ.. కొనుగోలు తక్కువ



**నమస్తే హైదరాబాద్ :** పార్వతీపురం, నవంబరు 27 జిల్లాలో ధాన్యం కొనుగోలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని.. గత ఏడాది కంటే వేగవంతంగా కొనుగోలు చేస్తున్నామని అధికారులు గొప్పలు చెబుతున్నారు. కానీ, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఈ ఏడాది 2.5 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 7,800 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు జరిగాయి. గత ఏడాది ఇదే సమయానికి 9వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారు. ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నా రైతులు మాత్రం వ్యాపారులకు అధికంగా విక్రయిస్తున్నారు. దీనివల్ల కొనుగోలు లక్ష్యం తగ్గుతుంది. వాస్తవానికి ప్రభుత్వం క్వింటా సాధారణ రకం ధాన్యం రూ.2,369, గ్రేడ్-1 రకం రూ.2,389 చెల్లిస్తుంది. 80కేజీల బస్తాకు సాధారణ రకం రూ.1,895, గ్రేడ్-1 రకం రూ.1,911 ధర అందిస్తుంది. శాస్త్రీయ పద్ధతిలో తేమ, ఈలింగ్ మొదలగు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ధాన్యం ఉంటేనే ఈ మద్దతు ధర లభిస్తుంది. అయితే, ఈ నిబంధనల కారణంగా జిల్లాలో చాలామంది రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరికొందరు రైతులు సాగు పెట్టుబడి కోసం వ్యాపారుల వద్ద ముందుగానే అప్పు చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారికే ధాన్యం విక్రయించాల్సి వస్తోంది. వీరు కొనుగోలు చేసిన ధాన్యం ఇతర జిల్లాల్లోని మిల్లులకు తరలి వెళుతున్నాయి. మరికొన్ని గ్రామాల్లో దళారులు రంగ ప్రవేశం చేసి రైతులను దోచుకుంటున్నారు. రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి తమకు నచ్చిన వ్యాపారికి నచ్చిన రేటుకు విక్రయించుకుంటున్నారు. ప్రస్తుతం రైతుల ఆర్థిక అవసరాలు దళారుల పాలిట కాసుల పంటగా మారింది.

రూ.25 కోట్లకే పరిమితమైన బ్యాంక్ గ్యారెంటీలు..

మిల్లర్లు తమ బ్యాంకు గ్యారెంటీలను ఇప్పటివరకు రూ.25 కోట్ల వరకే అందించారు. జిల్లాలో 104 రైస్ మిల్లులు ఉన్నాయి. ఇందులో కేవలం 50 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారెంటీలు అందించాయి. బ్యాంకు గ్యారెంటీలు రూ.200కోట్లు రావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కేవలం రూ.25 కోట్లు మాత్రమే వచ్చాయంటే ధాన్యం కొనుగోలు పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. ఇలా అయితే ప్రభుత్వ లక్ష్యాలు ఏ విధంగా నెరవేరుతాయో అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.

వేగవంతంగానే చేపడుతున్నాం..జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగానే చేపడుతున్నాం. గత సంవత్సరం ఇదే సమయానికి 9 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. ఈ ఏడాది ఇప్పటి వరకు 7,800 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. బ్యాంకు గ్యారెంటీలను ఇప్పటివరకు 50 మంది మిల్లర్లు అందించారు. ఈ ఏడాది 2.5 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని చేరుకుంటాం.

# వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం భూమిపూజ

**నమస్తే హైదరాబాద్ :** దేవతల రాజధాని నమూనాతో ఏపీ రాజధాని అమరావతి నిర్మితమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, ఈ పవిత్ర కార్యక్రమానికి సహకరించిన రైతులకు ఆయన అభినందనలు తెలిపారు. గురువారం అమరావతిలోని వెంకటపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో చేపట్టనున్న ఈ పనుల్లో భాగంగా ఆలయ ప్రాకారం, మహారాజగోపురం, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం, మాడవీధులు, అన్నదాన కాంప్లెక్స్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు.

# చంద్రబాబు, లోకేష్లు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు - అంబటి రాంబాబు



మంత్రి లోకేష్ ఆయనకు కేటాయించిన విద్యాశాఖను నిర్లక్ష్యం చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ఆదాయం వచ్చే ఇతర శాఖల్లో జోక్యం చేసుకుంటూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ హాస్టళ్లలో అన్నంలో పురుగులు, కామెర్లతో పిల్లలు చనిపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. చంద్రబాబు, లోకేష్లు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఓటర్లు అడిగిన ప్రశ్నలకు పవన్ కల్యాణ్ సమాధానం చెప్పలని మండిపడ్డారు.

# ఫ్ఛ్...టీడీఆర్లా! డిమాండ్ శూన్యం

**మార్కెట్లో అమ్ముకుంటే వచ్చేది 40 శాతమే**

**అందుకే భూములు ఇవ్వడానికి ముందుకురాని యజమానులు**

**బాండ్ల వల్ల ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకోవాలని సూచనలు**

**అప్పుడు ప్రాజెక్టులకు కదలిక**



**నమస్తే హైదరాబాద్ :** అభివృద్ధి పనుల కోసం ప్రజల నుంచి సేకరిస్తున్న భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఇస్తున్న ట్రాన్సఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టీడీఆర్)కు మార్కెట్లో పెద్దగా డిమాండ్ లేదు. వాటిని అమ్ముకుంటే అందులో కేవలం 40 శాతమే వస్తోంది. దాంతో భూములు ఇచ్చినవారు నష్టపోతున్నారు. ఈ విధానం పెద్ద లాభదాయకం కానందున చాలామంది భూములు ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం టీడీఆర్ల పేరుతో భారీ కుంభకోణాలకు తెర తీసింది. వాస్తవానికి రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు భూములు తీసుకున్నప్పుడే టీడీఆర్లు ఇచ్చే విధానం అమలులో ఉంది. దానిని వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారం దుర్వినియోగం చేసింది. ఎక్కడైనా మార్కెట్ యార్డులు, ఇతర నిర్మాణాలు చేపట్టాలంటే వాటికి కూడా భూమి తీసుకొని టీడీఆర్లు ఇచ్చేసింది. ఇది నిబంధనలకు విరుద్ధం. ఈ విధంగా వైసీపీ నాయకుల వేల కోట్ల రూపాయల టీడీఆర్లు దుర్వినియోగం చేశారు. విశాఖపట్నంలో అయితే కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన రహదారులకు భూములు ఇచ్చామని టీడీఆర్లు కొట్టేశారు. దీంతో వాటిపై ప్రజలకు విశ్వాసం పోయింది.

మార్కెట్లో డిమాండ్ శూన్యం

ఎక్కడైనా రహదారి విస్తరణ, నిర్మాణంలో భూమిని కోల్పోతే ఆ భూమికి నాలుగింతల విస్తీర్ణంలో ఎక్కడైనా అదనపు నిర్మాణం చేసుకోవడానికి టీడీఆర్లు ఇస్తున్నారు. వీటిని రియల్ ఎస్టేట్ వ్యాపారులైన బిల్డర్లే అధికంగా కొంటారు. వ్యక్తిగత గృహాలు నిర్మించుకునే వారికి పైన మరో అంతస్థు వేసుకోవడానికి భారీ టీడీఆర్లు అవసరం ఉండదు. అదే బిల్డర్లు అయితే పైన మరో రెండు అంతస్థులు (ఫ్లోర్లు) వేసుకుంటే అందులో అధమంగా ఎనిమిది నుంచి పన్నెండు ఫ్లాట్లు వస్తాయి. వాటిని అమ్ముకుంటే భారీగా లాభం వస్తుంది. అందుకని వారే కొంటారు. ప్రస్తుతం అన్ని అనుమతులతో నిర్మించిన అపార్టుమెంట్లలోనే ఫ్లాట్లు అమ్ముడుపోవడం లేదు. మార్కెట్ డౌన్లో ఉంది. అందువల్ల సన్నటి రోడ్లలో అదనంగా అంతస్థులు వేస్తే వాటిని కొనడానికి ఎవరూ వచ్చే అవకాశాలు లేవు. దాంతో టీడీఆర్లకు డిమాండ్ కరవైంది. దీనిని ఆసరాగా తీసుకొని భూ యజమానుల అవసరాలను బట్టి టీడీఆర్ విలువలో 38 నుంచి 40 శాతం ఇచ్చి కొందరు కొంటున్నారు. అంటే రూ.50 లక్షల విలువైన టీడీఆర్కు రూ.20 లక్షలు నుంచి రూ.22 లక్షలు మాత్రమే వస్తోంది. దాంతో టీడీఆర్లు పొందినవారు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడైనా ప్రభుత్వం భూమి సేకరించినప్పుడు టీడీఆర్లు ఇస్తామంటే వారు అంగీకరించడం లేదు. ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ రహదారులకు వీఎంఆర్డీఏ భారీగా భూమిని సేకరిస్తోంది. అయితే టీడీఆర్లకు భూములు ఇవ్వబోమని 50 శాతం మంది తెగేసి చెబుతున్నారు. ఇవ్వక తప్పదని తెలిసి కొందరు ముందుకువస్తే...వాటి రిజిస్ట్రేషన్కు గతంలోలా గిఫ్ట్ డీడ్ కాకుండా కన్వేయెన్స్ డీడ్ చేయాలని, 4.5 శాతం స్టాంపు డ్యూటీ కట్టాలని రిజిస్ట్రేషన్ల శాఖ చెబుతోంది. దీంతో ఈ పనులు ముందుకు సాగడదం లేదు.

మునిసిపల్ పన్నులకు ఉపయోగించుకునేలా చేస్తే మేలు

ఓ.నరేశ్కుమార్, వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్

ఇప్పుడు టీడీఆర్లు భవన నిర్మాణాలకే ఉపయోగించుకోవాలని ఇస్తున్నారు. వీటిని జారీ చేసేది పురపాలక శాఖే కాబట్టి...ప్రజలు కట్టాల్సిన మునిసిపల్ పన్నులకు కూడా వీటిని ఉపయోగించుకునేలా అవకాశం ఇస్తే బాగుంటుంది. అప్పుడు టీడీఆర్లు అందరికీ ఉపయోగపడతాయి. వాటిని కొనడానికి అంతా ముందుకు వస్తారు. దీనివల్ల 90 శాతం వరకు రేటు లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే భూ సేకరణ కూడా సులువు అవుతుంది. ఇదే విషయాన్ని ఎంపీ శ్రీభరత్, మంత్రి లోకేశ్ లేఖలను ద్వారా కోరాము.

# టెక్కలి డివిజన్లోకి నందిగాం

**నమస్తే హైదరాబాద్ :** శ్రీకాకుళం, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం జిల్లా రెవెన్యూ విభాగాల్లో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. పరిపాలనా సౌలభ్యం, ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో నందిగాం మండలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్కు మార్చింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు(జీవో ఆర్టీ 1490) జారీచేశారు. ఇది కేవలం ముసాయిదా(ప్రాథమిక) నోటిఫికేషన్ మాత్రమేనని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ జిల్లా ఏర్పాటు చట్టం-1974 నిబంధనల ప్రకారం ఈ మార్పులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే దీనిపై తుది నిర్ణయం వెలువడనుంది. నందిగాం మండలాన్ని టెక్కలి డివిజన్లో కలుపుతూ ప్రభుత్వం చేసిన ఈ ప్రతిపాదనపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే తెలియజేయడానికి అవకాశం కల్పించారు. ఈ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తేదీ నుంచి 30రోజుల్లోగా కలెక్టర్కు లిఖితపూర్వకంగా(తెలుగు లేదా ఇంగ్లీషులో) తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మార్పుపై స్థానికంగా ప్రజల స్పందన ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గడువులోగా వచ్చిన వినతులను ప్రభుత్వం పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనుంది.



# సినిమా



## పోలీసులను ఆశ్రయించిన సింగర్ మంగ్లీ

టాలీవుడ్ ఫోక్ సింగర్ మంగ్లీ పోలీసులన ఆశ్రయించింది.తనపై అసభ్యకర కామెంట్స్ చేసిన వ్యక్తిపై ఆమె గురువారం (నవంబర్ 27) ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు 24 గంటలు గడవక ముందే నిందితుడిని అరెస్ట్ అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతనిని పోలీసులు విచారిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల మంగ్లీ పాడిన 'బాయిలోన బల్లి పలికే' పాటను విడుదల చేసింది. దీనికి ఆడియన్స్ నుంచి ఊహించని రెస్పాన్స్ వస్తోంది. పలువురు సినీ, బుల్లితెర ప్రముఖులు కూడా ఈ పాటకు రీల్స్ చేస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. ఇక యూట్యూబ్‌లోనూ ఈ సాంగ్ రికార్డులు బద్దలు కొడుతోంది. ఇప్పటికే పాటకు 8 మిలియన్లకు పైగా వ్యూవ్స్ వచ్చాయి. అయితే ఈ పాట ఎంత వైరల్ అయ్యిందో అంతే విమర్శలు ఎదుర్కొంటోంది. కొందరు ఈ సాంగ్ లో వాడిన పదాలను కించ పరుస్తూ ట్రోల్ చేస్తున్నారు. అలాగే ఒక సామాజిక వర్గాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో నెగెటివ్ కామెంట్స్ పెడుతున్నారు. ఈ క్రమంలోనే 'మేడిపల్లి స్టార్' అనే పేరుగల ఒక ఇన్‌స్టాగ్రామ్ యూజర్ మంగ్లీపై అసభ్యకర కామెంట్స్ పెట్టాడు. 'బాయిలోన బల్లి పలికే' పాటను కించ పరుస్తూ వీడియో చేశాడు. ఇది కూడా నెట్టింట బాగా వైరలైంది. దీంతో సింగర్ మంగ్లీ పోలీసులను ఆశ్రయించింది.మేడిపల్లి స్టార్ అరెస్ట్..

మంగ్లీ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు మేడిపల్లి స్టార్ ను అరెస్ట్ చేశారు. సైబర్ టెక్నికల్ టీం ఆధారంగా పోలీసులు నిందితుడి వివరాలు సేకరించారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నిందితుడు సోషల్ మీడియాలో ఫాలోవర్లను పెంచుకోవాలనే ఉద్దేశంతో తరచూ ఇలాంటి వివాదాస్పద కంటెంట్ పోస్ట్ చేస్తుంటాడని తెలుస్తోంది. ఫన్, లైక్స్ కోసం సెలబ్రిటీలను ముఖ్యంగా మహిళలను టార్గెట్ చేస్తున్నాడని తేలింది. 'మేడిపల్లి స్టార్' చేస్తోన్న వీడియోలు సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని , అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.





## ఉల్లి-వెల్లుల్లి తినడం ఆరోగ్యానికి మంచిదా.. కాదా..?

దేశంలో ఉల్లిపాయలు, వెల్లుల్లి లేని వంటిల్లు ఉండడం చాలా అరుదు. అయితే ఇవి ఆరోగ్యానికి మంచివా లేదా అనే దానిపై ఎన్నో ఏళ్లుగా చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఎయిమ్స్ %-% హార్వర్డ్ వంటి సంస్థలలో శిక్షణ పొందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి, ఈ ఆహారాలపై శాస్త్రీయ ఆధారాలతో కూడిన స్పష్టతనిచ్చారు. దీర్ఘకాలిక ఆరోగ్యం, డిటాక్స్, క్యాన్సర్ నివారణకు ఉల్లిపాయలు, వెల్లుల్లి చాలా ముఖ్యమైనవని డాక్టర్ సేథి తేల్చి చెప్పారు.

పోషకాల పవర్‌హౌస్

గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ నిపుణుడైన డాక్టర్ సేథి, ఉల్లిపాయ, వెల్లుల్లిని పోషక శక్తి కేంద్రాలుగా అభివర్ణించారు. ఉల్లి, వెల్లుల్లి కాలేయంలో డీటాక్స్ ఎంజైమ్‌లను మరింత యాక్టివ్‌గా మారుస్తాయి. కణితి పెరుగుదలను నెమ్మదిస్తాయి" అని ఆయన చెప్పారు. గట్ మైక్రోబయోమ్ దృక్కోణం నుండి చూస్తే.. ఇవి ఆరోగ్యకరమైన గట్ బాక్టీరియాను పోషిస్తాయి. రోగనిరోధక వ్యవస్థ యొక్క సంకేతాలను మెరుగుపరుస్తాయి.క్యాన్సర్ పరిశోధనల మద్దతు

ఉల్లి, వెల్లుల్లి క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని దశాబ్దాలుగా జరుగుతున్న పరిశోధనలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్యాన్సర్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. వెల్లుల్లి %-% ఉల్లిపాయలలోని శక్తివంతమైన ఆర్గానోసల్ఫర్ సమ్మేళనాలు ప్రోస్టేట్, కడుపు, కొలొరెక్టల్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అనేక జనాభా అధ్యయనాల ప్రకారం, అల్లియం కూరగాయలను అధికంగా తినే పురుషులకు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం గణనీయంగా తక్కువగా ఉంటుంది. రోజుకు 10 గ్రాముల కంటే ఎక్కువ ఈ కూరగాయలు తినే పురుషులలో ప్రమాదం చాలా తక్కువగా ఉందని పరిశోధకులు గుర్తించారు.

గరిష్ట ప్రయోజనాల కోసం 10 నిమిషాల రూల్

డాక్టర్ సేథి ఒక ముఖ్యమైన వంటగది ఉపాయాన్ని కూడా పంచుకున్నారు. వెల్లుల్లిని దంచి, వంటలో వేసే ముందు 10 నిమిషాలు ఆపాలి. అప్పుడు మాత్రమే క్యాన్సర్‌తో పోరాడే శక్తివంతమైన పదార్థం అల్లిసిన్ తయారవుతుంది. వెంటనే వండితే ఆ శక్తి పోతుందని తెలిపారు. అందుకే ఉల్లిపాయలు, వెల్లుల్లి మన ఆరోగ్యానికి చాలా మంచివని, వీటిని నిస్సంకోచంగా తినవచ్చని డాక్టర్ సేథి స్పష్టం చేశారు.



## బెల్లం, చక్కెర.. ఈ రెండింటిలో ఏది పిల్లలకు మంచిదో తెలుసా?

శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వారికి ఎలాంటి ఆహారం ఇవ్వాలి? ఏది మంచిది? అనే విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది ఇవ్వాలి అనే విషయంలో పలు సందేహాలు లేవనెత్తుతుంటారు. మరికొందరు తల్లిదండ్రులు ఈ విషయంలో సరైన అవగాహన లేకపోవడం వల్ల పిల్లలకు అధిక చక్కెర కలిగిన ఆహారాలు ఇస్తుంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి చిన్న పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఈ రెండింటిలో ఏది మంచిది? ఎన్ని సంవత్సరాల తర్వాత పిల్లలు తీపి ఆహారాలు తినడానికి అనుమతించాలి. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బెల్లం, చక్కెర వంటి తీపి పదార్థాలు ఇవ్వకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత, అంటే రెండు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలకు బెల్లం ఇవ్వవచ్చు. కానీ దాని పరిమాణం చాలా తక్కువగా ఉండాలి. చక్కెరతో పోలిస్తే బెల్లం పిల్లలకు ఇవ్వడం ఆరోగ్యానికి మంచిదే. కానీ దానిని తక్కువ పరిమాణంలో మాత్రమే ఇవ్వాలి. బెల్లంలో ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అన్నారు.

బెల్లం తినడం వల్ల కలిగే ప్రభావాలు ఇవే..

బెల్లం రుచికి చాలా తియ్యగా ఉంటుంది. ఇది పిల్లలకు అకస్మాత్తుగా శక్తిని ఇస్తుంది. కానీ తరువాత వారు అలసిపోయినట్లు, నీరసంగా మారుతారు. బెల్లం చక్కెర మాదిరిగానే అధిక తీపి కలిగిన పదార్థం. కాబట్టి పిల్లలు పళ్ళు తోముకోకుండా బెల్లం తినకూడదు. అలాగే బెల్లంతో తయారు చేసిన స్వీట్లను కూడా వారికి ఇవ్వకూడదు. ఇది వారి దంతాలపై ప్రభావం చూపుతుంది. దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. బెల్లం ఎక్కువగా తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, కడుపు నొప్పికి కూడా కారణమవుతుంది. పిల్లలు ఎక్కువగా బెల్లం తీసుకుంటే, అది కాలక్రమేణా వారి ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది. వారికి డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

## పూర్తిగా మారిన డబ్ల్యూపీఎల్ టీంలు..

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ నాల్గవ ఎడిషన్ జనవరి 9 నుండి ఫిబ్రవరి 5, 2026 వరకు జరుగుతుంది. డీవై పాటిల్ స్టేడియం, నవీ ముంబై, వడోదర రెండు ఆతిథ్య వేదికలుగా నిర్ధారించారు. కాగా, ఈ సీజన్ ఫిబ్రవరి 5న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. భారతదేశం అంతటా మరో నెల రోజుల ఎలైట్ మహిళల టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ క్రమంలో తాజాగా జరిగిన డబ్ల్యూపీఎల్ 2025 వేలంలో ఊహించని సంఘటనలు చోటు చేసుకున్నాయి.

ఈ వేలంలో అభిమానులు ఎనిమిది మంది మార్క్యూ ఆటగాళ్లపైనే ఎక్కువగా దృష్టి నిలిచింది. ఆ మార్క్యూ ఆటగాళ్లలో ఇద్దరు భారతీయ ఆటగాళ్ళు ఉన్నారు. మార్క్యూ ఆటగాళ్ల జాబితాలో దీప్తి శర్మ, రేణుకా సింగ్ ఠాకూర్ వంటి ఆటగాళ్ళు ఉన్నారు. తాజా వేలంలో కొత్త ఆటగాళ్ల చేరికతో అన్ని టీంలు మారిపోయాయి. ఇప్పటి వరకు వేలంలో 12 సెట్లు పూర్తయ్యాయి. దీంతో కొత్తగా చేరిన ప్లేయర్లతో అన్ని టీంలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం..

12 సెట్లు పూర్తయ్యాయిన తర్వాత జట్ల వివరాలు..

వేలం ప్రారంభమైన రెండున్నర గంటల్లో, 73 స్థానాల్లో 27 స్థానాలు ఇప్పటివరకు భర్తీ అయ్యాయి. ఇంకా గరిష్టంగా 46 స్థానాల కోసం వేలం జరగనుంది.

ముంబై ఇండియన్స్ (మిగిలిన మొత్తం: రూ. 0.80 కోట్లు)

హర్మన్‌ప్రీత్ కౌర్, నాట్ స్కివర్-బ్రంట్, హేలీ మాథ్యూస్, అమంజోత్ కౌర్, జి. కమలిని, అమేలియా కెర్, షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్, రహిలా ఫిర్దౌస్, నికోలా కేరీ

ఢిల్లీ క్యాపిటల్స్ (మిగిలిన మొత్తం: రూ.0.80 కోట్లు)

జెమిమా రోడ్రిగ్స్, షఫాలీ వర్మ, అన్నాబెల్ సదర్లాండ్, మార్జియానే కప్, నికి ప్రసాద్, లారా వోల్వార్ట్, చినెల్లే హెన్రీ, శ్రీ చరణి, స్నేహ రాణా, లిజెల్ లీ, దీయా యాదవ్, తానియా భాటియా

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (మిగిలిన మొత్తం: రూ. 1.25 కోట్లు)

స్మృతి మంధాన, రిచా ఘోష్, ఎల్లీస్ పెర్రీ, శ్రేయాంక పాటిల్, జార్జియా వోల్, నాడిన్ డి క్లెర్క్, రాధా యాదవ్, లారెన్ బెల్, లిన్సే స్మిత్, ప్రేమ రావత్, అరుందజతి రెడ్డి, పూజా వస్త్రాకర్

గుజరాత్ జెయింట్స్ (మిగిలిన మొత్తం: రూ. 2.55 కోట్లు)

ఆష్లీ గార్డనర్, బెత్ మూనీ, సోఫీ డివైన్, రేణుకా సింగ్ ఠాకూర్, భారతీ ఫుల్మాలి, టిటాస్ సాధు, కాషీ గౌతమ్, కనికా అహుజా, తనూజా కన్వర్, జార్జియా వేర్‌హామ్, అనుష్క శర్మ

యుపి వారియర్జ్ (మిగిలిన మొత్తం: రూ. 1.45 కోట్లు)


శ్వేతా సెహ్రావత్, దీప్తి శర్మ, సోఫీ ఎక్లెస్టోన్, మెగ్ లానింగ్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, కిరణ్ నవ్‌గిరే, హర్లీన్ డియోల్, క్రాంతి గౌడ్, ఆశా శోభన, డియాండ్రా డోటిన్, శిఖా పాండే




## సినీ నటిని పెళ్లి చేసుకున్న భారత క్రికెటర్.. ఎవరో తెలుసా..?

భారత మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ కుమారుడు, క్రికెటర్ అనిరుద్ధ శ్రీకాంత్ ఓ ఇంటివాడయ్యాడు. తమిళ బిగ్‌బాస్ ఫేమ్, నటి సంయుక్త షణ్ముగనాథన్‌తో గురువారం (నవంబర్ 27) ఆయన వివాహం జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక నిరాడంబరంగా జరిగింది.

వివాహం అనంతరం ఈ నూతన జంట తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారా పెళ్లి ఫోటోలు, వీడియోలను అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ టీవీ ప్రజెంటర్, సంయుక్త స్నేహితురాలు భావన బాలకృష్ణన్ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. "స్నేహితులుగా ఒకరికొకరు తోడుగా నిలిచిన జంట మీరు. మీ ఇద్దరికీ అందమైన జీవితం లభించాలని కోరుకుంటున్నాను" అని ఆమె పేర్కొన్నారు. కాగా, సంయుక్త తమిళ బిగ్‌బాస్ షో ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల ఆమె 'మద్రాస్ మాఫియా కంపెనీ' అనే తమిళ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా నటించి, ఆకట్టుకుంది. సంయుక్త షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్, నిర్మాత కార్తీక్ శంకర్‌ను ప్రేమించి వివాహం చేసుకుంది. వారికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే, అభిప్రాయ భేదాల కారణంగా, ఇద్దరూ విడిపోయారు. దీంతో ఈమె రెండోసారి వివాహం చేసుకుంది.ఇక అనిరుద్ధ శ్రీకాంత్ క్రికెటర్‌గానే కాకుండా స్పోర్ట్స్ కామెంటేటర్‌గానూ రాణిస్తున్నారు. అనిరుద్ధ 2012లో ఆర్తి వెంకటేష్‌ను వివాహం చేసుకున్నాడు. అయితే, అభిప్రాయ భేదాల కారణంగా ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. ఈ సమయంలోనే సంయుక్త అనిరుద్ధను రెండో వివాహం చేసుకోబోతున్నట్లు విస్తృతంగా పుకార్లు వచ్చాయి. గత ఆగస్టులోనే వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నట్లు సోషల్ మీడియా ద్వారా పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. ఇప్పుడు వీరి ప్రేమ పెళ్లి బంధంగా మారడంతో అభిమానులు, పలువురు సినీ, క్రీడా ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..